Reg. No. M. 3152. 17-11-50 శుక్రవారం

ESTD. 1930

# జమీన్‌రైతు

THE 'ZAMIN RYOT' ANDHRA KISAN WEEKLY

3 అణాలు

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకటాామానాయుడు.

| సంపుటి 22 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 46 |
| --- | --- | --- |

## జై జవహర్ జైహింద్!



భారత ప్రధాని, భారత ప్రజ ఆరాధ్య నాయకుడు శ్రీ జవహర్లాల్ నెహ్రూ 61 జన్మ దినోత్సవాన్ని దేశమంతా నవంబరు 14 తేది జరుపుకొన్నది. పెక్కుమంది ప్రజానాయకులు వారి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని, వారి నాయకత్వంలో విశ్వాసాన్ని ప్రకటించారు.

వాస్తవికదృష్టితో కూడిన వారి దేశ విదేశ విధానాలు ప్రజలమన్ననలనుపొందాయి. కల్లోలితమైవున్న నేటి ప్రపంచానికి సుస్థిరశాంతిని చేకూర్చడంలో భారతదేశం వహించిన పాత్రగా చేసే కృషి సఫలంగావాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భ సమయంలో భారత రథసారథి జవహర్‌కు 'జమీన్‌రైతు' శుభాకాంక్షలందజేస్తున్నది.

జై జవహర్, జైహింద్!

# నేపాల్‌లో...

## ★ అమెరికా అదృశ్యహస్తం!
## ★ చైనా చీకటిచిందులాట!
## ★ జాతీయశక్తుల జాగృతి!

ఈశాన్య భారతం పెక్కు ఇవతాళింపులకు లోనైపోతూవుంది.—

ప్రకృతి మాత కోపతాపాలకు గురియై, అస్సాంరాష్ట్రం ఇంకా, ఆ ఆవేదనమండి, తేరుకోలేదు. ఇంతలోనే అస్సాం సరిహద్దులకు ఇంకా ఉత్తరాన టిబెట్ సమర సంక్షోభానికి లోనై పోయింది. టిబెట్ స్థితి ఇంకా ఒక కొలిక్కిరాలేదు; ఈలోపుగా, టిబెట్‌కు దక్షిణాన గల నేపాళదేశం రాజకీయ కల్లోలానికి గత వారంలో తావలమై పోయింది.— ఈవిధంగా భారతదేశ ఈశాన్యభాగం అనేక చారిత్రాత్మకమైన ప్రళయాలకు రంగభూమి అయిపోతూ వుండడాన్ని గమనించి పట్లయితే. ఇదిరాజకీయ వేత్తలకుకొంత ఆశ్చర్యకరత్వాన్ని కలుగజేయడం మాట అటుంచి నేటిప్రపంచ ప్రతిపక్షశక్తులకు ఎట్టిసదవకాశాలం లభిస్తున్నవో, వాటి భవిష్యత్ పరిణామాలు ఎంతటి భయంకరంగా వుండగలవో దిగ్భ్రాంతిగా అర్థమవుతుంది.— ఈశాన్యభారతిని సోకిన ఈ శ్వ రాగ్రహం విషయ మటుంచి, మానవ కల్పితమైన రాజకీయ విశేషాలను మాత్రం ఇక కొంత సమీక్షించుకొందాం —

○

### గృహచ్ఛిద్రం....!

ప్రపంచంలో నేడున్న ఏకైక హిందూ రాజ్యం నేపాళం ఒక్కటే! ఆ ఒక్క హిందూ రాజ్యంలోకూడా గృహచ్ఛిద్రం బయల్దేరి, వింతో సత్రాలు తారుమారై పోసాగినవి. నేపాల్ దేశ వైశాల్యం 56,000 చదరపుమైళ్లు – జనాభా 75 లక్షలు. హిమశైలానికి దక్షిణ సానువుల్లో రమారమి 520 మైళ్లు తూర్పు పడమరలుగా వ్యాపించి వున్న దేశం ఇది. ప్రాయికంగా పర్వత ప్రదేశం కావటంవల్ల ఇచటి ప్రజల ఆచార వ్యవహారాలలో కొంత వైవిధ్యం కానవచ్చినా, నూటికి నూరుపాళ్లు హిందూ మతాన్ని రాజకీయంగా కూడా అవలంబిస్తున్న దేశం ఇది ఒక్కటే.

ప్రాక్తన, ప్రాచ్య హైందవ విజ్ఞాన సామ్రాజ్యంలో నేపాళదేశం ప్రవర్తిల్లిన అమోఘమైన పాత్రను అటుంచి- ఇటీవలి చరిత్రను కొంచెం పర్యాలోకన చేసికొన్నట్లయితే, నేపాళంలో నేడు పాటమరించిన రాజకీయ విశేషాలు మనకు అంతగా ఆశ్చర్యాన్ని కలిగించవు—

పృథ్వీ నారాయణ్ సింగ్ అను గూర్ఖావీరుడు 18 వ శతాబ్ది ఆరంభంలో, ఈ ప్రాంతాన్ని అంతనూ జయించి తన సామ్రాజ్యాన్ని స్థాపించుకొన్నాడు. దానితో నేటి కాశ్మీర్ రాజ్యానికి అంకురార్పణ జరిగింది. నాటినుండి నేటివరకు నేపాళరాజ్యం ఆ వంశంవారి ఏలుబడిలోనే వుంటున్నది. రాజ్యంపై రాజుకువలెనే ప్రధాన మంత్రి పదవికికూడా 'రాణా' వంశీయులకు అనువంశికమైన హక్కు ఏర్పడివుంది. 1846 సంలో నేపాల్ మహారాజు రాణా వంశానికి చెందిన మహారాజా జంగ్ బహదూర్ రాణాకు ప్రధానమంత్రిగా పరిపాలనకు సంబంధించిన సర్వ హక్కులన్నీ దఖలు పరుచడమేగాక, ఆ పదవికి అనువంశికమైన స్వత్వాలనుకూడా ప్రసాదించాడు. ఈవిధంగా నేపాళరాజ్యంలో రాచరికం ఒకవంశానికి, ప్రధానమంత్రిత్వం మరొకవంశానికి చెంది-అన్నిటికీ వారే మూలపురుషులై పోయారు. దశాబ్దాలు, శతాబ్దాలు గడచినకొలదీ రాజకీయాలలో ఈ రెండువంశాలూ ప్రబలమైన ప్రత్యర్థి శక్తులుగా పరిణమించాయి.

దీని పర్యవసానంగా - మహారాజు కేవలం నిమిత్తమాత్రుడు కావడమూ, రాణా సర్వసర్వం స్వహాధిపతి కావడమూకూడా జరిగిపోయింది. తామర తంపరగా పెరిగిన రాణా వంశీయులు ఈనాడు షుమారు 80 కుటుంబాలవారున్నారు. ప్రభుత్వంలో పలుకుబడిఅంతా వీరిదే. అన్ని శాఖల ఆధిపత్యం వీరిదే. కీలకస్థానాలన్నీ రాణా కుటుంబీకుల కైవశం కావటంవల్ల మహారాజు తన కిష్టవచ్చిన రాజకీయ సిద్ధాంతాలను స్వయంగా అమలు జరుపలేకపోవడమూ, అందువల్ల అతను ప్రజలకు దూరమైపోవడమూకూడా ప్రాప్తించింది. రాజుమాట చెల్లకపోవడంవల్లను, రాణాల ఆధిపత్యం అగ్గలంకావడంవల్లను 1840 లో ఏ రాజ్యాంగ విధానమైతే అమలులోకివచ్చిందో- అదే ఈనాటికి, అనగా గత 110 సంవత్సరాల నుండీ అమలుజరుగుతూ వస్తున్నది.

...కోటి, జమీందారీలు, భూస్వాములు వున్నారు. రెండవది. నేపాల్ జాతీయపక్షం. 1927 లో ప్రప్రథమంగా ఇది ప్రారంభమైంది. దీనికి 'ప్రచండ్‌ఘూర్ఖా' అని సామురాయక నామం కూడావుంది. ప్రజాస్వామ్యాభిలాషులకు నాయకులు లీ సంస్థకు సారథ్యం వహించటంవల్ల, ఇవి

# ... ఇక భద్రతకు భారతదేశానికి కొత్తభారం!!

○


### ఉలుపిపిట్టసామ్యం....

మహారాజు, రాణాలమధ్య సాగిన ఈ భేదాలకృతంగా నేపాళరాజ్యాంగ విధానంలో ఎట్టి అభివృద్ధికరమైన మార్పులూ పొడసూపలేదు కాని, మహారాజుమాత్రం తన పరిసర దేశాలలో వలె ప్రజాశక్తులకు రాజ్యాంగంలోకి సంక్రమింపజేయాలని తహతహపడుతూ వచ్చాడు. భారతదేశం స్వతంత్రరాజ్యమైనప్పటినుండి మహారాజు తహతహమరీ ఎక్కువైంది. కాని, ప్రధానమంత్రి "కూసంత ఒకదాయైతే, ఉలిపిపిట్టది మరోదారి" అన్న నానుడిచందంగా, తన పాతధోరణిలోనే నడవసాగించ నారంభించాడు.


రాజగృహంలోనే ఇట్టిభేదం ఉత్పన్నం కావటంవల్ల దేశంలో అనేక రాజకీయపక్షాలు పుట్టడానికి, అవి ప్రజాబలాన్ని కొంతవరకు పుంజుకొనడానికి అవకాశం లభించింది. చిన్న చిన్న పక్షాలు ఎన్నివున్నా - ప్రధానంగా పేర్కొనదగినవి నాలుగు. మొదటి దే రొక్క నదగినది, 'రాణావర్గం' - అనగా పరిపాలనచేతిలో వున్న వారివర్గం అన్నమాట. ఈవర్గంలో రాణాబంధు

ప్రభుత్వ దమననీతానికి గురియై ఇంతువరకు అజ్ఞాతంగానే వుంటూవచ్చింది. మూడవవర్గం: మహారాజా వర్గం: మహారాజాకు రాచరికంలో సర్వహక్కులూ వుండాలని, ప్రజాశక్తులకు పరిపాలనలోకిరాదా దీనికొసరెవనే ఆయన

—కొరకు 6 వ పేజీలో



దూరపుచూపు
దగ్గరచూపు
చత్వారము
చల్లదనానికి
తలనొప్పికి
మేలురకం
అమెరికా ఫ్రేములతోటి
సరయిన అద్దములతో
కళ్ళజోళ్ళు కావాలంటే
లక్ష్మి ఆప్టికల్ వర్క్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు
ప్రొప్రయిటరు: పర్వేపల్లి శేషగిరిరావు.



## పాఠకుల లేఖలు

### రంగాగారు ఎందుకు రాజీనామానివ్వాలి?

"శ్రీ కళా వెంకటరావుగారిని అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి పదవినుండి వెంటనే తొలగించాలి - అలా తొలగించకపోతే శ్రీ ఆచార్య రంగాగారు తన కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామానివ్వాలి." ఇవి గుంటూరులో 4 వ తేదీన జరిగిన ఆంధ్రకాంగ్రెస్సువాదుల సమావేశంలో చేయబడిన తీర్మానాలు.

ఇందు లో మొదటి తీర్మానానికి ఆంధ్రులం మంతా సమర్థిస్తున్నారు. ఆంధ్ర కాంగ్రెసువాదు లందరూ ఆ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నారు. కాని ఆచార్య రంగాగారు తన కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా నివ్వాలనే తీర్మానాన్ని మాత్రం ఎవ్వరూ సమర్థించలేరు. సమర్థించకూడదు కూడా.

ఒకవేళ శ్రీ టాండన్‌గారు, కళా వెంకట్రావుగారిని కార్యదర్శి పదవినుండి తొలగించరనే అనుకొందాము. అప్పుడు రంగాగారు తన సభ్యత్వానికి రాజీనామానిచ్చారనే అనుకొందాము. అందువల్ల కలిగేలాభ మేమిటి? మంత్రులమీద శ్రీ ప్రకాశం పంతులుగారు కొన్ని ఆరోపణలు గావించినప్పుడు, అధిష్ఠానవర్గమువారు ఆ విషయమై వారిని బహిరంగంగా విచారించి 'చర్యలు తీసుకోలేము' అని ప్రకటించారు. ఆయన అనుయాయులు శాసనసభా సభ్యత్వాలకు రాజీనామా నివ్వటంవల్ల ఎంత లాభంకలుగుతుందో కళా వెంకట్రావుగారిని కార్యదర్శి పదవినుండి తొలగించలేదనే కారణంతో రంగాగారు రాజీనామా నివ్వటంవల్లకూడ అంతేలాభమే కలుగుతుంది.

కళా వెంకట్రావుగారు కార్యదర్శి పదవిలో వుండకూడదని భావించేవారు అతనిపదవిలో వుండకూడదని తీర్మానించాలి. అవసరమైతే అధిష్టానవర్గంమీద ఒత్తిడితీసుకొని రావాలిగాని వారిని వీరిని రాజీనామానివ్వమని చెప్పటం అంత విజ్ఞతతోకూడినమాటకాదు. అలాటి విధానం ఉద్రేకాన్ని కనబరుస్తుందిగాని రాజకీయ ప్రజ్ఞను కనబరచటంలేదు. రంగాగారు తన కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామానిస్తే ఆపైన కళా వెంకట్రావుగారి కపటనాటకాన్ని నిరోధించగలిగిన వారే కార్యవర్గంలో లేకపోతారు. అందువల్ల రంగాగారు కార్యవర్గంలోవుంటేనే ఆంధ్రరాజకీయాలకు సంబంధించి కొంతమేలు చేకూరుతుంది. లేకుంటే వెంకట్రావుచేసే ఆరోపణలన్నీ సత్యమనుకొని అధిష్టానవర్గంవారు ఆంధ్రరాజకీయాలను యింకా అధ్వాన్నపరిస్థితికి తీసుకొనివచ్చే ప్రమాదం ఏర్పడుతుంది.

అంతేకాదు. ఒకవ్యక్తిని కార్యదర్శి పదవినుండి తొలగించలేదనే కారణంతో రంగాగారు రాజీనామానిస్తే అది ఇతర రాష్ట్రవాసుల దృష్టిలో చాలా లోకువగావుంటుంది. అది ఒక వ్యక్తిగత విద్వేషంతో చేయబడినపని అని అందరూ అనుకొంటారు. కాబట్టి రంగాగారు ఈ సమస్యమీద తన సభ్యత్వానికి రాజీనామాచేయడం భావ్యం కానేకాదు.

ఈనాడు దేశం ఎంతో క్లిష్టపరిస్థితిలోవున్నది. అఖిలభారతసంఘం ఎన్నో సమస్యల్ని పరిష్కరించవలసియున్నది. ఈలాటి పరిస్థితుల్లో రంగాగారు తన కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా నిచ్చినట్లైతే [illegible], ముఖ్యంగా ఆయనమీదనే ఎన్నో ఆశలుపెట్టుకొన్న భారత రైతాంగానికి [illegible]కలిగిస్తుంది. ఎన్నో రైతు సమస్యలు పరిష్కరించబడకుండా నిలిచిపోతాయి. అనుదినం పెట్టబడుతున్న కంట్రోల్సువల్ల రైతాంగ ఆర్థికస్థితి అధ్వాన్నమైపోయి నానాటికీ దుర్భరమైపోతున్న ఈ పరిస్థితుల్లో, ధాన్యసేకరణ, వివిధ వ్యవసాయ వస్తువుల ధరల నిర్ణయము, రేషనింగు మొదలైన ప్రధాన సమస్యల్నిగూర్చి కేంద్రప్రభుత్వ దృక్పథాన్ని, విధానాన్ని మార్చవలసిన ఈ సందర్భంలో రంగాగారు రాజీనామా చేయుడంవల్ల రైతుకూలీ ప్రజానీకానికి చాల నష్టం కలుగుతుంది. కాబట్టి రంగాగారు రాజీనామానివ్వడానికి వీలులేదు.

అందువల్ల గుంటూరులో సమావేశమైన కాంగ్రెస్సు వాదులందరూ ఈ విషయమై తమనిర్ణయాన్ని మార్చుకోవాలని కోరుచున్నాను. అంతేగాక ఆసమావేశానికి హాజరుగాని కాంగ్రెస్సువాదు లందరూ రంగా గారు రాజీనామా చేయకూడదని తీవ్రమైన ఆందోళన చేయాలని కూడా కోరుచున్నాను.

ప్రజాకాంగ్రెస్సు దృష్ట్యా ఇదిఅత్యంత అవసరం. ఇది ఉపేక్షించదగిన సమస్య యెంతమాత్రం గాదు. కాబట్టి ప్రతి కాంగ్రెస్సువాది ఈవిషయంలో ఎక్కువ పట్టుదల వహించాలని, రంగా గారు రాజీనామా చేయకుండా వుండేటట్లు ప్రయత్నించాలని కోరుచున్నాను.

దిగువమాఘం, చిత్తూరుజిల్లా — పి. రాజగోపాలనాయుడు

---

### దర్శి నీటివనరులు

#### మద్రాసుకు రాయబారం

నెల్లూరుజిల్లా జమీన్ రైతు సంఘ కార్యదర్శి రా వి పా టి మహానంద, అప్పలాచార్యులు, కావూరు వెంకయ్య వగైరాలు 26–10–50 తేది మదరాసులో ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారిని, చీఫ్ఇంజనీయరు వెంకటాచారి గారిని దర్శించి దర్శితాలూకాలోని చిలకలేరు, దోర్నపువాగు, మునేరులకు మండ్లమూరు, బొట్లపాలెం, రాజుపాలెం గ్రామాలవద్ద నిర్మించబోవు ఆనకట్టల విషయంలో ప్రాథమిక విచారణ జరిగించబడినదనియూ, దీనిని పూర్తివిచారణ జరిగించి అమలు పరిచిన వేలకొలది ఎకరాలుపారై ఆహారకొరవ పోవుననియూ, పరసాంపురం, గణేశరపాలెం, మాధవరం గ్రామాలవద్ద చెర్వులు నిర్మించిన్న కొద్దిఖర్చుతో ఎక్కువ ఎకరాలు సాగగుననియూ, వెనుకబడిన తాలూకాగాన గుండ్లకమ్మ కృష్ణాపెన్నారు, రామపాదసాగరు ప్రాజెక్టుల సహాయం లభించలేదుగాన యిలాటి చిన్న స్కీములననైనా అమలు జరిపించాలనియూ, యిప్పుడు దర్శిలో ఏర్పరచివున్న ఫుడ్‌ప్రొడక్షను డివిజనుసిబ్బంది అమితముగా పనిచేయుచున్నారనియూ యింకా అదనంగా యిద్దరు సూపర్‌వైజర్లను నియమించి సహాయపడమనియూ అర్థించిరి. యీవిషయాలన్నీ సాకల్యంగా పరిశీలించి తప్పక సహాయపడగలమని మంత్రి హామీయిచ్చారు. —పూ. వి.

---


ఆంధ్రదేశ మందంతటా
అతిత్వరలో విడుదల!



★ క్రోధ అహంకారములనుకూలద్రోయండి.
★ మతవిద్వేషాలను మటుమాయంచేయండి.
★ అధ్యాత్మిక చింతనాసక్తిని పెంపొందించండి.
★ ఆత్మశక్తిచేత భౌతిక పిశాచశక్తిని నిర్జించండి
అని ప్రబోధించిన మహాత్ముని మహోజ్వలజీవితం.

యూనిటీవారి
శ్రీ
సాయిబాబా

మన్నవ • అద్దంకి • సి. యస్. ఆర్ • సీతారాం,
బాలసరస్వతి • రామమూర్తి మొదలగువారు నటించారు.

★ ★ ★

దర్శకుడు :
పట్టాభి

రిలీజు : జయంతీపిక్చర్సు, H. O. గూడూరు
★★★ బ్రాంచి : విజయవాడ ★★★

# 16-11-50 నుండి 2-వ వారం

## ప్రజావాహిని పోర్లబడి చూస్తున్నది

మద్రాసునగరము, ఆంధ్ర, రాయలసీమ,

నైజాం, మైసూరు సంస్థానములలో



ప్రతిభావారి

# ★ స్వప్నసుందరి ★

| | | | |
|---|---|---|---|
| నెల్లూరు | - వినాయిక్ | విజయవాడ | - శ్రీలక్ష్మి |
| మద్రాసు | - శ్రీకృష్ణ | ,, | - శేషమహల్ |
| ,, | - రాజకుమారి | రాజమండ్రి | - జయ |
| బెంగుళూరు | - మూవీలాండ్ | ,, | - శ్యామల |
| ,, | - రూప్‌మహల్ | ఏలూరు | - కేసరి |
| మైసూరు | - చాముండేశ్వరి | గుంటూరు | - న్యూ సిటీ |
| ,, | - గణేశ్ | తెనాలి | - స్వరాజ్ |
| విశాఖపట్టణం | - పూర్ణా | వరంగల్ | - చౌదరి |
| ,, | - సెలెక్టు | కర్నూల్ | - చాంద్ |
| కాకినాడ | - మెజస్టిక్ | అనంతపురం | - రఘువీర్ |
| ,, | - పాలెస్ | భీమవరం | - వెల్కం |

**11-11-50 నుండి**

విజయనగరం - పూర్ణా

కడప - రౌనక్

**15-11-50 నుండి**

సికింద్రాబాద్ - పారమౌంట్

హైదరాబాద్ - సాగర్

చిత్తూరు - ప్రిమీల

**16-11-50 నుండి — మచిలీపట్నం - బృందావన్**

ఆంధ్ర—రాయలసీమ—నైజాములకు:— పూర్ణాపిక్చర్సు - విజయవాడ.

తమిళనాడు—మైసూరులకు:- తర్లంపిక్చర్సు సర్క్యూట్ - బెంగుళూరు.

ప్రొడ్యూసరు - డైరెక్టరు: జి. బలరామయ్యా



## Type-Writer for Sale:

Newly Re-built Royal Standard Type—writer FOR RS. 450/- OR NEAR OFFER

For particulars:
Mocherla Ramamoorthi,
81, Attithota Agraharam,
NELLORE.


**In the Court of the District Munsiff, NELLORE.**

O. P. No. 78 of 50

In the matter of the assets of late Mallavarapu Ramachandra Rao.

I have applied for a succession certificate in respect of assets of my late father, M. Ramachandra Rao who died on 24—1—1947, intestate. I am the only son of the deceased. My mother predeceased my father having died in 1943. There is nobody interested in opposing the petition. The petition stands posted to 28-11-50. If anybody desires to oppose the matter, he may do so on that day. General notice of application is also taken out.

—M. Seethapathy Rao,
Petitioner.

**నెల్లూరు డి॥ ము॥ కోర్టులో.**

O. S. No. 370 of 50

ప్రిమియర్ బ్యాంకు యేజంటు కె. యస్. హెబ్బార్ —వాది.

(1) సయ్యదు ఖాజుసాహెబు (2) కేతర్ల చంద్రశేఖర రెడ్డి ... —ప్రతివాదులు.

యీ నెంబరు ప్రతివాదులపైన చిట్ ఫండు బాకీ ప్రోనోటు తాలూకు నిల్వ అసలు ఫాయిదాలు రు 657-0-0 లు రాబట్టుకొనుటకు వాది దావా తెచ్చినందుకు 3-వ ప్రతివాదికి దావానోటీసునిమిత్తము 23-11-50 తేదీకి వాయిదా వేయబడియున్నదిగనుక పై వాయిదానాడు పగలు 11 గం॥కు పై కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల ఏకపక్షముగా దావా డిక్రీ చేయబడును.

—కనుపర్తి శంకరం—వాదిఅడ్వకేటు

**నెల్లూరు స్మాల్‌కాజు కోర్టులో**

S. C. No. 730 of 50

మోచర్ల చిన వెంకటాద్రియుడు —వాది.

కనగలూరు వీరాస్వామినాయుడు —ప్రతివాది.

యీ నెంబరువాది తనవద్ద ప్రతివాదులు వ్రాయించియిచ్చిన ప్రోనోటుతాలూకు అసలు ఫాయిదాలు రు 403-0-0 లు రాబట్టుకొనుటకు దావా తెచ్చినందుకు యీ నెంబరు 3-వ ప్రతివాదికి దావానోటీసునిమిత్తం 1-12-50 తేదీకి వాయిదా వేయబడియున్నది. గనుక సదరు వాయిదానాడు పగలు 11 గం॥కు పై కోర్టువారియెదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనంతట యక్స్‌పార్టీ చేసి డిక్రీ చేయబడును.

—కనుపర్తి శంకరం—వాదిఅడ్వకేటు.


**జమీన్ రైతు**

| | |
|---|---|
| సంవత్సరం చందా | 10-0-0 |
| అర్థ సంవత్సర చందా | 5-0-0 |


Editor, Printer - & Publisher N. Sreeramamurthy, Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.